# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 25-07-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **కర్నూలులోని ఓర్వకల్లులో డ్రోన్ ద్వారా క్షిపణి పరీక్షను డీఆర్డీవో ఈ రోజు విజయవంతంగా నిర్వహించింది.**

2. **ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యం-పీ4 కార్యక్రమంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు సమీక్ష నిర్వహిస్తున్నారు.**

3. **అమరావతి రాజధాని నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు.**

4. **రాయలసీమలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**

5. **రాష్ట్రంలో 500 కోట్ల రూపాయలతో దేవాలయాల పునర్నిర్మాణం చేపడుతున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు**

===========================

కర్నూలులోని ఓర్వకల్లు లో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ -డీఆర్డీవో చేపట్టిన నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ పరీక్షలో డ్రోన్‌ద్వారా భాగంగా లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి -యూఎల్ పిజిఎమ్-ఎ3 ఫ్లైట్ సన్నాహక కార్యకమాన్ని ఈ రోజు విజయవంతంగా నిర్వహించింది. ఈ పరీక్ష విజయవంతం కావడం పై రక్షణమంత్రి రాజనాథ్ సింగ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశ రక్షణ సామర్థ్యాలను తెలియజేసేలా యూఎల్ పిజిఎమ్ పరీక్షలు విజయవంతమైయ్యాయని తెలిపారు. భారత్ కీలకమైన రక్షణ సాంకేతికతలను తయారు చేయగలదని ఈ పరీక్షలు రుజువు చేసాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందుకు కృషి చేసిన డీఆర్డీవో అధికారులు, అంకుర సంస్థలను రాజనాథ్ సింగ్ అభినందించారు.

---------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యం-పీ4పై సమీక్ష నిర్వహిస్తున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో పీ4లో భాగమైన మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై అధికారులతో చర్చిస్తున్నారు. అలాగే ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనపై సమీక్ష నిర్వహిస్తారు.

ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

సింగపూర్ లో పర్యటించనున్నారు. రేపటి నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ముఖ్యమంత్రి ఆ దేశంలో పర్యటించి పలు సంస్థల ప్రతినిధులు పారిశ్రామిక వేత్తలతో సమావేశం కానున్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక విధానాలు, సులభతర వాణిజ్య విధానాలను వివరించేందుకు పెట్టుబడుదారులతో సమావేశం కానున్నారు. అలాగే సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు.

---------------------------

కృత్రిమమేధ –ఏఐ వినియోగం ద్వారా ఎదురవుతున్న సవాళ్లు, ఏఐలో వస్తోన్న మార్పులపై విశాఖపట్నంలో ఈ రోజు, రేపు "ఫ్యూజన్ ఏఐ సమ్మిట్" పేరుతో 2 రోజుల పాటు సదస్సు నిర్వహిస్తున్నారు. సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా–ఎస్టీపీఐ సహకారంతో ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ–ఏపీడీటీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పలు సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సదస్సులో పారిశ్రామిక రంగంలో ఏఐ వినియోగం వంటి అంశాలపై చర్చలు జరపుతారు. నిపుణుల ఆధ్వర్యంలో ఏఐ ఆధారిత ప్రదర్శనలు, నెట్వర్కింగ్ అవకాశాలు, స్టార్టప్ లు, పెట్టుబడిదారులకు సంబంధించిన అవకాశాలపై సమావేశాలు నిర్వహిస్తారు.

---------------------------

రాజధాని అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. అమరావతిలో నిర్మాణంలో ఉన్న భవనాల పనులను మంత్రి ఈరోజు పరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. భవనాల నిర్మాణ పనులకు టెండర్లను పిలిచామన్నారు. వర్షాకాలంలోనూ పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలుపుతూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

ఆటల పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని క్రీడా శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్ – 2025 పోటీలను మంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ఈ నెల 27 వరకు 3 రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయని రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి వివరించారు.

---------------------------

రాయలసీమలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. తిరుపతిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ఈరోజు పాల్గొని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

రాష్ట్రంలోని దేవాలయాల్లో పాలకవర్గాల నియామకానికి ప్రక్రియ ప్రారంభించమని దేవాదాయ శాఖ

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. విశాఖపట్నంలోని సింహాచలం శ్రీ వరహా లక్ష్మీ నరసింహా స్వామిని మంత్రి ఈ రోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో ఉన్నత ప్రమాణాలతో సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 500 కోట్ల రూపాయలతో దేవాలయాల పునర్నిర్మాణం చేపడుతున్నామని ఆలయాల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

----------------------------

భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు "సారథ్యం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తెలిపారు విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు సారథ్యం కార్యక్రమ లోగోను ఆయన ఆవిష్కరించారు. సారథ్యం కార్యక్రమాన్ని కడప నుంచి ప్రారంభించనున్నామని మాధవ్ తెలియజేస్తూ,

వాయిస్ 26 సెకన్లు

----------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు నష్టాలలో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 643 పాయింట్ల నష్టాం తో 81 వేల 545 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 214 పాయింట్ల నష్టాంతో 24 వేల 858 వద్ద ట్రేడవుతోంది.

----------------------------

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంకు అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ...

వాయిస్..30 సెకన్లు

======================